# తెలుగు వీర లేవరా - దీక్షబూని సాగరా

అల్లూరిసీతారామరాజు సినిమాకోసం శ్రీశ్రీ రాసిన 'తెలుగువీరలేవరా'కు పేరడీ, రచన: శ్రీశైల్‌రెడ్డి పంజుగుల, TSNV ఉపాధ్యక్షుడు

తెలుగు వీర లేవరా - దీక్షబూని సాగరా
తెలుగు వీర లేవరా - దీక్షబూని సాగరా
తెలుగుజాతి ప్రగతి కోరి తిరుగుబాటు చేయరా |తెలుగువీర|

ఎవడువాడు... ఎచటివాడు...
ఎవడువాడు ఎచటివాడు ఇటువచ్చిన కాంగ్రెసోడు
ఇటువచ్చిన కాంగ్రెసోడు
భూమి నీరు కొండ కోన కబళించే దుండగీడు
కబళించే దుండగీడు
తెలుగుపరువు మర్యాదలు మంటగలుపు నికృష్టుడు
మంటగలుపు నికృష్టుడు
ఎవడువాడు ఎచటివాడు ఇటువచ్చిన కాంగ్రెసోడు
తగినశాస్తి చెయ్యరా... తరిమితరిమి కొట్టరా |తెలుగువీర|

దారుణ మారణకాండకు తల్లడిల్లబోకురా
దుర్మార్గపు పాలనకు చరమగీతి పాడరా
నిదుర వద్దు... బెదరవద్దు... నిదుర వద్దు బెదరవద్దు
నింగి కాదు హద్దురా... నింగి కాదు హద్దురా |తెలుగువీర|

ఈ రాష్ట్రం... ఈ జాతీ...
ఈ రాష్ట్రం ఈ జాతీ నాదే అని చాటించీ
నాదే అని చాటించీ
ప్రతిమనిషీ కదంతొక్కి కాంగ్రెసోడి మదం అణచి
కాంగ్రెసోడి మదం అణచి
బ్యాలెట్టే బుల్లెట్టై ప్రజాయుద్ధరంగాన
ప్రజాయుద్ధరంగాన
సింహాలై గర్జించాలీ... సంహారం సాగించాలీ
జైజై తెలుగుతల్లీ... జైజై తెలుగుతల్లీ

ఓ.... ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ ఓ
సామాజిక న్యాయకర్త... తెలుగుజాతి స్ఫూర్తిదాత...
తెలుగుజాతి స్ఫూర్తిదాత
నందమూరి తారకరామా... నందమూరి తారకరామా...
అందుకో మా పూజలందుకో రామా
అందుకో మా పూజలందుకో రామా
నందమూరి తారకరామా నందమూరి తారకరామా
తెలుగువారి ఆత్మల్లో ఆత్మయైన వాడా
మా ఆత్మగౌరవాన్ని పెంచిపోషించినవాడా
తెలుగువారి ఆత్మల్లో ఆత్మయైన వాడా
మా ఆత్మగౌరవాన్ని పెంచిపోషించినవాడా
త్యాగాలే భరిస్తాం కష్టాలే భరిస్తాం
త్యాగాలే భరిస్తాం కష్టాలే భరిస్తాం
సమసమాజ స్థాపనకై చంద్రన్నతో నిలుస్తాం
చంద్రన్నతో నిలుస్తాం...

జైజై తెలుగుతల్లీ... జైజై తెలుగుజాతి...
జైజై తెలుగుదేశం... జైజై చంద్రబాబు...